క్లుప్తంగా

రెండోరోజు నామినేషన్ దాఖలు..

ఇల్లెందు: ఇల్లెందు అసెంబ్లీ బరిలో రెండో రోజు కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తన నామినేషన్‌కు దాఖలు చేశారు. శనివారం నియోజకవర్గ ఎన్నికల కాశయ్యకు తన మద్దతుదారులతో వచ్చి నామినేషన్ పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ టికెట్ ప్రకటన ఆలస్యం అవుతున్న దృష్ట్యా తనకే టికెట్ వస్తుందని ఆశాభావంతో నామినేషన్ పత్రం దాఖలు చేసినట్టు తెలిపారు. ఆయన వెంట మద్దతుదారులు డానియేల్, పులి సైదులు, చిట్టిబాబు, మడుగు సాంబమూర్తి, శ్రీనివాస్ నాయకుల తదితరులు ఉన్నారు.

ఆశావహ అభ్యర్థి మంగీలాల్..

జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నామినేస్ దాఖలు చేయగా అదే పార్టీకి చెందిన మరో ఆశావహ అభ్యర్థి భూక్యా మంగీలాల్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఇద్దరు కూడా ఒకే పార్టీ వారు కాగా ఒకే మండలం కోయగూడెంకు చెందిన కోరం కనకయ్య, తావుర్యాతండాకు చెందిన మంగీలాల్ నాయక్‌లు పోటీ బరిలోకి దిగారు. ఇదిలా ఉండగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు ఎస్టీ నియోజకవర్గాలుఉన్నాయని, అందులో రెండు ఆదివాసీలకు రెండు బంజారాలకు కెటాయించి సమన్యాయం పాటించాలని కోరారు. ఆయన వెంట టేకులపల్లి మండల అధ్యక్షులు దేవానాయక్ తదితరులు ఉన్నారు.

బీఎస్పీ అభ్యర్థి కామేష్..

కొత్తగూడెంఅర్బన్: రాజకీయాల్లో విశ్వసనీయత, విధేయతతో ప్రజల మద్దతు కూడగట్టుకున్నానని బీఎస్పీ కొత్తగూడెం అభ్యర్థి యేర్రా కామేష్ అన్నారు. శనివారం కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది యేర్రా కామేష్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శిరీషకి సమర్పించారు. స్థానిక సమస్యలపై అధికార పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతరం గళం వినిపిస్తూ పోరాటలు చేస్తున్నందుకు గానూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ తొలి జాబితాలోనే టిక్కెట్ ప్రకటించారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సలహదారులు గంధం మల్లిఖర్జున్‌రావు, సాయి, అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, న్యాయవాది అంబటి రమేష్, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌లను నిరంతరం పరిశీలించాలి



పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఇల్లెందురూరల్: ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలింగ్ బూత్‌లను గ్రామపంచాయతీ కార్యదర్శులు నిరంతరం పరిశీలించాలని ఎంపీడీఓ బాలరాజు సూచించారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్‌బూత్‌లను శనివారం ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ బూత్‌లో సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు ఉన్న ర్యాంప్‌ను వెంటనే మరమ్మతు చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చిరంజీవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యమ సంఘం నాయకులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నేడు జరగనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని నాయకులు మోరే భాస్కర్‌రావు అన్నారు. శనివారం రామవరంలో జరిగిన తెలంగాణ పోరాటయోధులు ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడోసారి ముచ్చటగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే మళ్లీ సంక్షేమ ఫలాలను అందించనున్నారని, దానికి మేనిఫెస్టోలోపెట్టిన అద్భుతమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ తెలుసని వివరించారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు తోగరు రాజశేఖర్, బండి రాజుగౌడ్, ఎండి.హుస్సేన్, ఎస్‌కె.ఇమ్రాన్, గుంపుల మహేష్, సాంబ పూర్ణ, బుద్ధి మధుసూదన్, ఎండి యాసుఫ్, కలకోటి ఐలయ్య, సంగం రాంప్రసాద్, దిండి రామన్, రెడ్డి బ్రదర్స్, కుక్కల శివ తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



ఓటుహక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన

- ప్రజలను చైతన్యం చేస్తున్న కళాజాత బృందాలు
- ప్రస్తుతం నియోజకవర్గ ఓటర్లు 2,36,903 మంది



ఓటు ప్రాధాన్యాన్ని వివరిస్తున్న స్వీప్ సిబ్బంది (ఇన్‌సెట్‌లో) సాంస్కృతిక కళాకారులు ప్రదర్శనలు

చుంచుపల్లి: ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవటం ప్రజల ప్రధాన కర్తవ్యం. అప్పుడే దానికి సార్థకత ఉంటుంది. ×అందరి కోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటు హక్కు ఒక్కటే మార్గం. సమాజంలో ప్రతీ పౌరుడికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదే. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతి రహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటు ద్వారానే సాధ్యపడుతుంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి.. మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా ఓటు వేయాలి.

విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు..

ఓటుహక్కు వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో ఓటేయడంలో అంతే నిజాయితీగా వ్యవహరించడం అవసరం. ఇప్పుడు వేసే ప్రతీ ఓటు భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని ఓటర్లు గుర్తించాలి. ఈ విషయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఎన్నికల నిర్వహణ అధికారులు కసరత్తు ప్రారంభించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలను కలుస్తూ ప్రచారం చేపట్టారు. పోలింగ్ శాతం పెంచడంతో పాటు ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్న లక్ష్యంతో చర్యలు చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన అధికారులు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో స్వీప్, సాంస్కృతిక సారథి కళాకారులు చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్నారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, నిజాయితీగా ఓటేయాలని కళాబృందాలు ప్రజలకు వివరిస్తున్నారు.

పోలింగ్ ముందురోజు వరకూ..

వివిధ కాలనీలు, బస్తీలు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, కమ్యూనిటీ హాల్స్ ఇలా ఓటర్లుండే ప్రతీ ప్రాంతంలో ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ తేదీ నవంబర్ 30 గురించి ప్రజలకు గుర్తు చేస్తూ చైతన్యపరుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు వివరించారు. పోలింగ్‌కు ముందు రోజు వరకు ఈ చైతన్య, అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

మండలం	ఓటర్లు
సుజాతనగర్	21,148
చుంచుపల్లి	37,804
కొత్తగూడెం	62,104
లక్ష్మీదేవిపల్లి	30,062
పాల్వంచ	85,785
కొత్త దరఖాస్తులు	8,939

గ్రామగ్రామాన ప్రదర్శనలు ఇస్తున్నాం



కలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. ఆట, పాటలతో గ్రామ కూడళ్లలో ప్రదర్శనలతో ఓటు విలువను వివరిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తున్నా. అధికారుల ప్రోత్సాహం మరువలేనిది ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది.

– కాంపెల్లి బాలకృష్ణ, టీఎస్ఎస్ కళాకారుడు

కళాప్రదర్శనలతో చైతన్యం



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో పల్లెలు, పట్టణాల్లో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతీరోజు స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కళాకారులు ఆట పాటలు, నాటికల ప్రదర్శనలతో ఓటు విలువపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు.

– శీలం శ్రీనివాస్, డీపీఆర్ఓ

కార్పొరేషన్‌కు సహకరించే వారికే మద్దతు



మాట్లాడుతున్న దేవయ్య పటేల్

ఇల్లెందు/ఇల్లెందురూరల్: అనేక ఏళ్లుగా మున్నూరుకాపు కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవటంతో ఎలాంటి సంక్షేమం అందటం లేదని ఈ దఫా ఎన్నికల్లో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసేవారికే తమ మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ ప్రకటించారు. శనివారం ఇల్లెందులో మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కుల సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం కావాలని, కార్పొరేషన్ ఉంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. మున్నూరు కాపు కులస్తులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్ రాజు, కోలా నర్సయ్య, కందుకూరి గణేష్, బండ్ల నకుల్, ఆది కోటేశ్వరరావు, పింగలి నరేష్, కొక్కు నాగేశ్వరరావు, కటకం పద్మావతీ, మంజుల, సరిత, యాదగిరి, శేషు, రామకృష్ణ, వైశాక్, రాకేష్, సైదులు, దుర్గారావు, గోపాల్, పగడాల చందూ, హరినాథ్‌బాబు, మాదవ్, శంకరయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

కొత్తగూడెంటౌన్: ఎస్సీ, ఎస్టీలకు ముఖ్యమంత్రి ఏం చేసారో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో సమాధానం చెప్పాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడిస్తామని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ హెచ్చరించారు. శనివారం బస్టాండ్ సెంటర్‌లో ఎస్టీ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ హాజరై మాట్లాడారు. కొత్తగూడెం వస్తున్న సీఎం కేసీఆర్ రాష్ట్వ్యాప్తంగా నీరు పేద గిరిజనులకు ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేశారో బహిర్గతం చేయాలన్నారు. తెలంగాణ గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని శాశ్వత పరిష్కారం చేస్తానని ఎంత మంది రైతులకు లబ్ధి చేకూర్చారో ఎంతమంది రైతులకు పంపిణీ జరగాల్సి ఉందో తెలియజేయాలన్నారు. గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్‌ను ఎందుకు చేయలేదని, ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రునాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మోహన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు కేశవ్‌నాయక్, నాయకులు హతీరాం, వైరా నాయకులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని గెలుపే లక్ష్యం..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలుపేలక్ష్యంగా ప్రచార బాధ్యతలు స్వీకరించి, విస్తృతంగా ప్రచారంలో భాగస్వాములమవుతామని మున్సిపల్ సీపీఐ పక్ష కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ పక్షాన గెలిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజల పక్షమే వహిస్తారన్నారు. ఇటీవల మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు ప్రచారాలను, ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని, ప్రజలకోసం పురుడు పోసుకున్న కమ్యూనిస్ట్ పార్టీ ఎర్రజెండా వదిలేది లేదన్నారు. డబ్బు సంచులతో వస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం దుర్గారావు

ఇల్లెందురూరల్: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ కళాబృందం ప్రతినిధులు పలు కళారూపాలతో మహిళలకు అవగాహన కల్పించారు. మండలంలోని మామిడిగూడెం పంచాయతీ అందుగులబోడు గ్రామంలో పొదుపు సంఘాల మహిళల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం దుర్గారావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ నిష్పాక్షికంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీ కొమ్మాలు, సీఈవో ప్రగతి, వీవోఏ కృష్ణ, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్నా పట్టా ఇవ్వడం లేదు



పారాలీగల్ వలంటీర్ సతీష్‌ఖండేల్‌వాల్‌కు సమస్య వివరిస్తున్న రైతులు

ఇల్లెందురూరల్: తమకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ మండల పారా లీగల్ వలంటీర్ సతీష్ ఖండేల్‌వాల్‌కు పోలారం గ్రామానికి చెందిన రైతులు శనివారం ఫిర్యాదు చేశారు. సుదిమళ్ల రైతువేదికలో ఏర్పాటైన సమావేశంలో రైతులు తమ ఆవేదన వెల్లడించారు. పూర్తిగా గిరిజనులమైన తమ భూములలో అధికారులు సర్వే చేశారని, కానీ పట్టాలు ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు.

ఇద్దరు గిరిజన ఎమ్మెల్యేలు చేసిందేమీలేదు

టేకులపల్లి: ఏజెన్సీలోని గిరిజనుల అభ్యున్నతికి పాటుపడతారని టేకులపల్లికి చెందిన ఇద్దరు గిరిజనులను ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే గిరిజనుల కోసం వారు చేసిందేమీలేదని నాయకులు మాళోతు శివనాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ.. గిరిజనులు ఎంతగానో నమ్మి ఓటు వేసి గెలిపిస్తే వారు స్వార్థం కోసం పార్టీలు మారి గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడన తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. దివాసీ, బంజారాలు సహాయ సహకరాలు అందించి ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.

విశ్వరూప సభను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందు: ఈనెల 11న హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మెంతెన వసంతరావు తెలిపారు. శనివారం ఇల్లెందులో కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, సర్వయ్య, దేవేందర్, పృథ్వీ, కరుణ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం



ఎంపీ వద్దిరాజును సన్మానిస్తున్న నాయకులు

పాల్వంచ: కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం స్థానిక బంజారా భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాలకు, తీజ్ ఉత్సవాలకు తాను హాజర్ అవుతుంటానన్నారు. గిరిజన తండాలు, ఆదివాసీగూడెలను గ్రామ పంచాయతీలను చేసి నిధులు సమకూర్చుతుందని కేసీఆర్‌నే అన్నారు. నేడు కొత్తగూడెంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎంపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా చందు నాయక్, అజ్మీరా హీరాలాల్, బాబు నాయక్, వాసు, దారావత్ విజయ్, గోపి, కొర్రా రాములు, మంగీలాల్, సక్రాం నాయక్, రాందాస్, భద్రు, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై ప్రేమతోనే కారుణ్య నియామకాలు



ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకె-5షాఫ్ట్ గని ఆవరణలో కొత్తగూడెం నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తు శనివారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు బి.వెంకట్రావ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికుల మీద ఉన్న ప్రేమతో కారుణ్యనియమకాలతో తండ్రికొడుకుల ఉద్యోగాలు, కార్మికుల ఇళ్లకు ఏసీ సౌకర్యం, వన్‌పర్సెంట్ కరెంటు బిల్లుల రద్దు, వంటి అనేక హక్కులు కల్పించటం జరిగిందన్నారు. కాబట్టి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయటం కోసం కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావును కార్మికులు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, 11మెన్ కమిటీ సభ్యులు మెంబర్ కాపు కృష్ణ, రీజియన్ సెక్రటరీ కూసన వీరభద్రం, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు బూటుక. రాజేశ్వరరావు, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, గౌస్ నాగేశ్వరరావు, శంకర్, శ్రీనివాస్, చిరంజీవి, కమల్‌పాష , రహీం, శేఖర్, రఫి, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు ముగింపు తప్పదు



మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

టేకులపల్లి: ఈనెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు ముగింపు తప్పదని, వాళ్లంతా తట్టాబుట్టా సర్దుకోవాల్సిందేనని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ ఇంచార్జ్, కర్ణాటక ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, ఇల్లెందు బీజేపీ అభ్యర్థి రవీంద్ర నాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్నీ కేసీఆర్ కుటుంబమే దోచుకున్నాయన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సామాజిక వర్గానికే సీఎం పదవి ఇవ్వనున్నట్లు మోదీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీతోనే సామాజిక న్యాయం వస్తుందని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కి వేసినట్లేనన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన, సంక్షేమ పథకాలన్నీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే కట్టబెట్టిన కేసీఆర్ కుటుంబాన్ని చిత్తుగా ఓడించి ఫాం హౌజ్‌లకు సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాళ్ల సోమసుందర్, జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు, మండలాధ్యక్షుడు దారావత్ బాలాజీ, శ్రీనివాస్, రమేష్, చిక్కా వెంకటేశ్వర్లు, లక్కినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కంకణబద్దులు కావాలని ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రవీంద్రనాయక్, కర్నాటక ఎమ్మెల్సీ సతీష్ అన్నారు. మండలంలోని 21 ఫిట్ ఏరియాపరిధిలోని కల్తి రామయ్య గుంపులో ఎన్నికల మండల కార్యాలయాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమన్వయకర్త నాళ్ల సోముసుందర్, నియోజకవర్గ కన్వీనర్ గోపి, నాయకులు సుధాకర్‌నాయక్, బానోత్ రమేష్, రాజేష్, రామటెంకి నాగమల్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథా కానివ్వం



నివాళులర్పిస్తున్న ఎన్డీ నాయకులు

ఇల్లెందురూరల్: భూమి కోసం భుక్తి కోసం పీడన నుంచి విముక్తి కోసం సాగుతున్న పోరాటంలో అనేక మంది అమరులయ్యారని, వారి త్యాగాలను వృథాకానివ్వకుండా శ్రామిక రాజ్యం కోసం ఉద్యమిస్తామని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ అన్నారు. మండలంలోని సుభాష్‌నగర్‌లో మాజీ ఎంపీపీ బొర్ర వీరస్వామి స్మారక స్థూపం వద్ద శనివారం ఎర్రజెండా ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతో ప్రజారాజ్యం సాధించాలన్న ఆశయ సాధనలో అనేక మంది అమరులయ్యారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడవి నుంచి ఆదివాసీలను తరమికొట్టే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలను ఎదిరించి పీడిత ప్రజల పక్షాన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ సత్యనారాయణ, రాసుద్దీన్, కొండపల్లి శ్రీనివాస్, కాంతారావు, రావూరి ఉమ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు



పీఓడబ్ల్యూ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న నాయకురాళ్లు

టేకులపల్లి: రానున్న ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపులో మహిళలకు సమాన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రాధాన్యత ఇవ్వని పార్టీలను ప్రజలు తిరస్కరించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బయ్యా శారద, జిల్లా గౌరవాధ్యక్షురాలు నోముల కళావతి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం టేకులపల్లిలో జరిగిన సంఘం జిల్లా కార్యవర్గం సమావేశంలో వారు మాట్లాడుతూ... పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కల్పిస్తూ చట్టం ఆమోదించబడినప్పటికీ దానిని 2024లో అమలు చేస్తామనటం మహిళా ఓటర్లను మోసపుచ్చటమేనన్నారు. మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేసిన పార్టీలను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రగతిశీల మహిళా సంఘం సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తరఫున పోటీ చేస్తున్న ఇల్లందు అభ్యర్థి మోకాళ్ల కృష్ణ, పినపాక అభ్యర్థి వీసం కృష్ణను బలపరుస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇంటిక లక్ష్మీ, ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ, సహాయ కార్యదర్శులు మోకాళ్ల సుగుణ, మల్లూరి సుగుణ, కోశాధికారి జాడి మంజుల తదితరులు పాల్గొన్నారు.

పోరాటంలో అండగా ఉంటా..



ప్రచారం చేస్తున్న శ్రావణబోయిన నర్సయ్య

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొత్తగూడెం పోటీ నుండి చేస్తున్న తనను గెలిపించాలని, తనని గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటానని తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రావణ బోయిన నర్సయ్య అన్నారు. శనివారం కొత్తగూడెంలోని గంగాబిషన్‌బస్తీ, గాజురాజంబస్తీ, హనుమాన్‌బస్తీలతో పాటు పలు ప్రాంతాల్లో ఉద్యమకారుల సంఘం సభ్యులతో కలిసి శ్రావణబోయిన నర్సయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంను అందరు అభివృద్ధి చేస్తున్నామని అంటున్నారే తప్ప ఎవరు అభివృద్ధి చేయలేదని, నేటికి కిన్నెరసాని నీటి కోసం ప్రజలు ప్రతి రోజు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయనారు. తెలంగాణ రావడానికి కారణమైన ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉద్యమకారులే ప్రజా క్షేత్రంలో పోరాటం చేసి గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వళీబాబా, కూచనకృష్ణారావు, టీ.రామారావు, సఫ్తార్‌బేగ్, కాకెల్లి సైమన్, ఎడ్ల ఎలియా, రాంమూర్తి, ఏలూరి రాములు, సలీం, శ్రీపాద సత్యనారాయణ, లక్ష్మీనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.